01 page 15_01 page 15.qxd 14-03-2026 PM 11:17 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
15 మార్చి 2026 ఆదివారం పేజీలు 4

రైతుల శ్రేయస్సే కూటమీ లక్ష్యం : ఎమ్మెల్యే బీవీ

గోనెగండ్ల, మార్చి, 14, ప్రభాతవార్త

రైతు శ్రేయస్సే కూటమీ ప్రభుత్వ ప్రదాన లక్ష్యం అన్ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం రాత్రి గోనెగండ్ల మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామం లో ఎమ్మెల్యే బీవీ పర్యటించారు. గ్రామంలోని వీదు లలో పర్యటించారు. రైతుల ఇండ్లకువెళ్లి అన్నదాత సుఖీభవ డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి సమస్యలు సీసీరోడ్డు, డ్రైనేజి, వీదిదీపాలు, తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ మూడవ విడత అన్నదాత సుఖీభవ పథకం నిధ లలను కూటమీ ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆయన ప్రకటించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమీ ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన గుర్తు చేశారు.గోనెగం డ్లతో పాటు మండల పరిధిలోని పలు

గ్రామాలలో జలజీవన్ మిషన్ తో తాగునీటి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన హామీలను ఆవ లు చేసేందుకు టీడీపీ కట్టు బడి ఉందని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టలను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ కైరవాడి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,రామాంజినేయులు, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు బేతాళబడేసా, ఏడీఏ మహమ్మదఖాద్రీ, ఏవో హేమలత, టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, రమణ చౌదరి, గ్రామాధ్యక్షుడు రమేస్ఆచారి, శివన్న, ఐరన్బండ బాషా, గోనె గండ్ల పట్టణ అధ్యక్షుడు మహల్ రహంతుల్లా, మురళి నాయుడు, రాంపురం రఫీక్, నూరహమ్మద్, కాంట్రాక్టర్ షేక్షావలి, రంగస్వామి నాయుడు, మాజీ సర్పంచ్ రంగముని, డాక్టర్ మిన్నల్ల పాల్గొన్నారు.టమోటా రైతుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెలతాను: ఎమ్మెల్యే బీవీటమోటా రైతు కష్టాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఒంటెడుదిన్నె గ్రామం శివార్లలో ఉన్న దుగ్గెన్న కు చెందిన టమోటా పంటను ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు కింద ఎన్ని ఎకరాలకు నీరు అందుతు 0ది. భూగర్భజలాలు పెరిగెందుకు ఎంత దోహద పడుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలో.. మెగా కార్డన్ సెర్చ్..!

: ఆపరేషన్ వజ్రప్రహార్‌లో.. భాగంగా విస్తృత తనిఖీలు
: సరైన పత్రాలు లేని 69 వాహనాలు స్వాధీనం
: డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా

కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పత్తికొండ సబ్ డివిజన్‌లో ఆలూరు టౌన్, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో ఆల్వాల గ్రామం, ఆదోని సబ్ డివిజన్‌లో ఆదోని త్రీ టౌన్ పరిధిలోని కొత్త బస్టాండ్, తిక్కస్వామి దర్గా ప్రాంతాలు, కర్నూలు సబ్ డివిజన్‌లో బుధవారపేట ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు సహా మొత్తం 158 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 600 మంది వ్యక్తులను, 193 వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 69 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే పత్తికొండ సబ్ డివిజన్‌లోని ఆలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బ్లైండ్ ఓవర్ కేసు నమోదు చేశారు. ప్రజలు

తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పోలీసులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, సీఐలు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, ఇతర ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి ఇద్దరు పిల్లలు.. ఆత్మహత్య..!

: కుటుంబ కలహాలే కారణం

భార్యాభర్తల మధ్య ఉన్న కలహాలు ఇద్దరు చిన్నారుల సహా తల్లి ఉసురు తీసింది. భార్యాభర్తల మధ్య ఉన్న గొడవలతో విసిగి పోయిన ఆ ఇల్లాలు తనువు చాలించాలనుకుంది.. అయితే తాను లేకపోతే తన పిల్లలను ఎవరు పోషిస్తారని అనుకుందో ఏమో వారిని కూడా తనతో పాటు తీసుకెళ్లింది. కర్నూలు నగల శివారులోని గార్గేయపురం లో జరిగిన ఈ దుర్ఘటన మనసులను కలచి వేస్తోంది.

కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :

గార్గేపురం గ్రామానికి చెందిన మాదిగ రాజేశ్వరి (35), కి తెలంగాణలోని అలంపురం కు చెందిన రాజుతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అప్పట్లో అన్యోన్యంగా ఉన్న కుటుంబంలో కలహాలు రేగాయి. దీంతో కొద్దిరోజులుగా రాజేశ్వరి భర్త నుంచి విడిపోయి గార్గేయపురంలో తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఆమె భర్త ప్రవర్తన కారణంగానే ఆ కుటుంబంలో గొడవలవుతున్నాయని రాజేశ్వరి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయిలో కారణం తెలియకపోయినా.. భార్య భర్తల మధ్య వివాదం తీవ్ర మైంది. ఈ క్రమంలో గత వారంలో రాజేశ్వరి అలంపురంకు వెళ్లి అత్తింటి వారిని కలిసింది. తన కుటుంబం చక్కదిద్దాలని కోరినట్లు సమాచారం. అయితే అక్కడ ఆమెకు కావలసిన భరోసా లేకపోవడంతో తిరిగి పుట్టింటికి వచ్చింది. మళ్ళీ శుక్రవారం అలంపూర్ కు వెళ్తున్నారని పుట్టింట్లో చెప్పి పిల్లలను తీసుకొని వెళ్ళింది. ఉదయానికి చెరువులో ఆమె, ఆమె ఇద్దరు పిల్లలు సుకుమార్ (5), అబ్రహం (3) శవాలుగా తేలేరు. సమాచారము తెలుసుకున్న కర్నూల్ తాలూకా పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చెరువులో

నుండి చనిపోయిన వారి శవాలను బయటికి తీసి పోస్ట్మార్టం నిమిత్తము కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతురాలు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీశైలంకు కాలిబాటన..

తరలివస్తున్న కన్నడిగులు..!

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి14,ప్రభాతవార్త :

శ్రీశైలం మహాపుణ్య క్షేత్రం లో ఈ నెల 16నుండి 20వ తేది వరకు జరుగ నున్న ఉగాది మహా త్సవాలకు కర్ణాటక, మహా రా ష్ట్రల నుండి కన్నడిగులు పెద్ద సంఖ్యలో కాలిబాటన తరలివస్తు న్నారు. రహదారు లన్ని కన్నడిగు లతో పోటెత్తుతున్నాయి. చేదుకో -మల్లయ్య చేదుకోవయ్యా అంటూ చిన్న,పెద్ద తెడ లేకుండా నల్లమల్ల అడవి గుండా వడివడిగా శ్రీశైలంకు చేరుకుంటున్నారు. తరలివచ్చే భక్తులకు కాలిబాటన అవసరమై నటువంటి మంచినీరు, స్వచ్ఛంద సేవకర్తలచే అన్నప్రసాద వితరణ,వైద్యశిబిరాలు,చలువ పందిళ్లు తదితర ఏర్పాట్లును దేవస్థానం చేప్పట్టడం జరిగింది.తీవ్రమైన ఎండ తాకిడిని సైతం భక్తులు లెక్కచేయకుండా తరలిరావడం జరుగుతుంది.ఈ నెల 16వ తేది నుండి భక్తులందరికి కేవలం అలంకార దర్శనం ఉండడంతో కన్నడిగులు ముందస్తుగానే శ్రీశైలం చేరుకోని స్పర్శదర్శనం చేసుకోవడం జరుగుతుంది.శ్రీశైలంకు చేరుకునే భక్తులతో పురవీదులన్ని కిక్కిరిసి పోతున్నాయి.భక్తుల సౌకర్యాలపై దేవస్థానం దృష్టి సారించి ఏర్పాట్లును సౌకర్యవంతంగా ఏర్పాటు చేసింది. మల్లన్న దర్శనం క్యూలైన్లన్ని భక్తులతో కిక్కిరిన పోతున్నాయి. దేవస్థానం ఇప్పటికే కర్ణాటక నుండి వచ్చిన స్వచ్ఛంద సేవకుల సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుంది. శ్రీశైలం రహదారులన్ని వాహనాల రద్దిని తలపిస్తున్నాయి,

శ్రీశైల మల్లన్న సేవలో తెలంగాణా గవర్నర్

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి14,ప్రభాతవార్త :

శ్రీశైల మల్లన్న దర్శనార్థమై శనివారంనాడు తెలంగాణా గవర్నర్ శివప్రతాప్ శుక్లా సతిసమేతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చకులు,సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు చెసుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపం

డింతులు వేధాశీర్వచనము వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదములు అంద జేసారు.తదుపరి ఆలయ ఈఓ ఎం.శ్రీని వాసరావు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

– కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 14, ప్రభాతవార్తః

నగర రహదారులు డ్రైనేజీ కాల్వలు వంటి మౌలిక సదుపాయాల పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని లేనిపక్షంలో సంబంధిత ఇంచార్జీ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని నగర పాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ హెచ్చ రించారు. శనివారం ఆయన చెక్‌పోస్టు సమీపంలో నందికోట్కూరు రహదారి నుండి నంద్యాల రహదారికి అనుసంధాన బిటి రహదారిని పరిశీలించారు. రూ.2 కోట్లవ్య యంతో నిర్మించిన రహదారుల్లో తుది దశ పనులు సక్రమంగా చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. గుత్తేదారుల బిల్లులు అధికారులు పంపకుండా తమవద్దే రెండునెలలుగా పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. డిఈఈ నరేష్, ఏఈ జనార్థన్, పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు.. పోలీసు బందోబస్తు

: మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు
: పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
: అనధికార వ్యక్తులకు కేంద్రాల వద్ద ప్రవేశం లేదు

కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :

జిల్లాలో ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ తరఫున పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రశ్నపత్రాలు పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో మరియు సమాధాన పత్రాలను తిరిగి తీసుకెళ్లే సమయంలో కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండటంతో కేంద్రాల ఆవరణలో అనధికార వ్యక్తులు ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను కూడా తాత్కాలికంగా మూసివేయిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మేరకు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవకతవకలు లేదా మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇతర శాఖలతో సమన్వయం చేసి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు మరియు పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు ఎవరూ ఉండరాదని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా పరీక్షా కేంద్రం వద్ద అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే డయల్ 112 లేదా 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలను కోరారు.

భూ సమస్యల.. పరిష్కారమే లక్ష్యం..!

: రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా ఫిర్యాదుల స్వీకరణ,పరిష్కారానికి చర్యలు
: ఇనామ్ భూములను పట్టా భూములుగా మార్చే ప్రక్రియ వేగవంతం
: డాటెడ్ ల్యాండ్స్, 22ఏ, వెబ్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :

రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పలు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లను నిర్వహిస్తూ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ క్లినిక్‌లలో మ్యుటేషన్లు, అసైన్‌మెంట్ సమస్యలు, డాటెడ్ ల్యాండ్స్‌కు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి పరిశీలిస్తున్నట్లు చెప్పారు. గత డిసెంబర్ చివరి వారంనుంచి ఇప్పటివరకు మొత్తం 1,523 దరఖాస్తులు అందగా, వాటిలో 724 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన 799 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇనామ్ భూములను పట్టా భూములుగా మార్చేందుకు ప్రభుత్వం స్వచ్ఛందంగా (సువా మోటో) చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 36,689 ఇనామ్ భూముల ఎంట్రీలు ఉండగా, అందులో ఇప్పటికే 30,714 ఎంట్రీలను సరి చేసినట్లు చెప్పారు. మిగిలిన 5,975 ఎంట్రీలను వచ్చే నెలలోపు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి డివిజన్‌ల వారీగా ప్రత్యేక క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. డాటెడ్ ల్యాండ్స్, 22ఏ మరియు

వెబ్ ల్యాండ్ కరెక్షన్స్‌కు సంబంధించి మొత్తం 3,937 దరఖాస్తులు అందాయని వెల్లడించారు. ఇందులో 22ఏ కి సంబంధించినవి 600, డాటెడ్ ల్యాండ్స్‌కు సంబంధించినవి 2,797 ఉన్నాయని చెప్పారు. గతంలో చాలా ప్రాంతాల్లో చుక్కల భూములు రెగ్యులరైజ్ కాలేదని, ప్రస్తుతం వాటిని సరిచేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మొత్తం 3,937 దరఖాస్తులను పరిశీలించి ఇప్పటివరకు 1,700 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. ఇంకా 2,220 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా ఒకటి నుంచి ఒకటిన్నర నెలల్లో ప్రత్యేక డ్రైవ్ మోడ్‌లో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)లో వచ్చే ఫిర్యాదుల్లో 60 నుంచి 70 శాతం వరకు రెవెన్యూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అందుకే ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లతో పాటు డివిజన్‌ల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ వివరించారు.

అంతర్జాతీయ స్థాయిలో.. ప్రతిభచాటిన హుసేన్‌కు అభినందన

ఆదోనిటౌన్, మార్చి 14, ప్రభాతవార్త;

సౌదీ అరేబియాలో ఇటీవల నిర్వహించిన ఆసియన్ గేమ్స్‌లో కర్నూలు జిల్లా దొడ్డిబెలగల్ గ్రామానికి చెందిన యువకుడు హుసేన్ అద్భుత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాడు. ఈ మేరకు శనివారం స్థానిక కార్యాలయంలో యువకుడు హుసేన్‌ను కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణ ప్రత్యేకంగా శాలువా వేసి అభినందించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఆసియాన్ గేమ్స్‌లో నిర్వహించిన లాక్రోస్ పోటీల్లో

అసాధారణ ఆటతీరుతో గోల్డ్ మెడల్ సాధించి సౌదీ అరేబియాతో పాటు తన స్వగ్రామం దొడ్డిబెలగల్, కర్నూలు జిల్లా పేరు ప్రపంచానికి వినిపించాడని కొనియాడారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఒక యువకుడు కష్టపడి సాధించిన ఈ విజయం నేటి యువతకు గొప్ప ప్రేరణ, సరైన పట్టుదల, లక్ష్యం ఉంటే ప్రపంచ వేదికలపై కూడా విజయాలు సాధించవచ్చని హుసేన్ నిరూపించాడన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తే యువత ప్రపంచ స్థాయిలో దేశానికి కీర్తి తీసుకురాగలరని ఈ విజయం స్పష్టంగా చెబుతోందన్నారు. హుసేన్‌ను అభినందించారు.

ఇద్దరు కానిస్టేబుళ్లు మరో నలుగురిపై కేసు నమోదు ..!

: ఆదోనిలో ఇద్దరు కానిస్టేబుళ్ల ఇద్దరు రౌడీ షీటర్లు మరో ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు

ఆదోని క్రైమ్ మార్చి 14, ప్రభాతవార్త :

ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గార్డినియా విల్లా లో కూడా అపూవల్ ప్లాట్ యజమాని కురవ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో ఇద్దరు కానిస్టేబుళ్ల రామకృష్ణ , మరియు వెంకటేశ్వర్లు ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నారు వీరితోపాటు జగన్నాథ్, నరేష్, రవి, బసవ ఆరుగురి కలిసి సర్వే నంబర్ 159/2బి2,159 2బి1 లో ప్లాటు 1,2 లో చొరబడి కాంపౌండ్ వాల్ను సైతం పడగొట్టి వాల్ కు సంబంధించిన పలకలను ఎత్తుకెళ్లి తమ ఇంటి కి వేసుకున్నాడని బూతులు తిడుతూ ఉండడంతో ఆరుగురి పై ఫిర్యాదు చేశామని తెలిపారు .ఆదోని త్రీటౌన్ సీఐ రామలింగమయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసామని తెలిపారు

ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ..!

: భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గిత్తా

పాములపాడు, మార్చి 14, ప్రభాతవార్త: రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం పాములపాడు మండలంలోని మద్దూరుగ్రామంలో శ్రీఈశ్వర వీరభద్రస్వామి నూతన దేవాలయ నిర్మాణానికి భూమిపూజ కార్య క్రమం గ్రామ సీనియర్ నాయకులు, గ్రామపెద్దలు జి తిమ్మారెడ్డి, రవీ ంద్రనాథ్‌రెడ్డి, ఈవో జనార్ధన్ ఆద్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరయి భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లా డుతూ ఈశ్వరవీరభద్రస్వామి ఆలయానికి మ్యాచింగ్ గ్రాంట్ రూ.14 లక్షలు, సీజీఎఫ్ దా ్వరా రూ.56 లక్షలు మొత్తం రూ.70 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నందికోట్కూరు నియోజకవర్గంలోని కొలనుభారతి క్షేత్రం శ్రీశైలం దేవస్థానంలో కలపడం ద్వారా ఆలయ అభివృద్ధి ఇంకా మెరుగుపడుతుందని తెలిపారు. రాష్ట్రంలోనే సరస్వతీదేవి ఆలయం కొత్తపల్లి మండలంలో కొలనుభారతిదేవి ఆలయం ఉందన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సీనియర్ టీడీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్లు గోవిందు, లక్ష్మీకాంత్‌రెడ్డి, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు మధుసూధన్‌రావు, శివశంకర్ స్వామి, బాల మల్లేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, సన్ని, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, భీమశేఖర్, హరిప్రసాద్, ఆదిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

విధ్యుత్ బిల్లు చెల్లించమన్నందుకు లైన్‌మెన్ పై దాడి

పత్తికొండ, మార్చి 14, ప్రబాతవార్త: విద్యుత్ బిల్లు చెల్లించండి లేని పక్షంలో విద్యుత్ నిలుపుదల చేస్తామని తెలిపినందుకు విద్యుత్ లైన్‌మెన్ పై దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. శనివారం విద్యుత్ పెండింగ్ బిల్లులు కోసం విద్యుత్ లైన్‌మెన్ మల్లికార్జున ఇంటికింటికి వెళ్ళి బకాయిలు చెల్లించాలని కోరాడు. దీంతో ఓ ఇంటి యజమాని దురుసుగా మాట్లాడుతు లైన్‌మెన్‌పై దాడి చేశాడని భాదితుడు తెలిపాడు. నిత్యం విధులలో ఉండే విద్యుత్ సిబ్బందిపై దాడి చేయడం దారుణమని దాడి చేసిన వ్యక్తపై వెంటనే కేసు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యుత్ ఏఈ మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది భారీ సంఖ్యలో వెళ్ళి పోలీసుకు ఫిర్యాదు చేశారు.

24న చేపట్టే ఆంధోళనలు జయప్రదం చేయండి

ఆలూరు, మార్చి 14, ప్రబాతవార్త: ప్రజా సమస్యలపై ఈ నెల 24న చేపట్టే ఆంధోళనలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపు నిచ్చారు. శనివారం ఆంధోళన కార్యక్రమాల పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఇంటి స్థలాలు. నిరుద్యోగ భృతి, ఎన్నికల హామీలను అమలు చేయాలంటూ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని, అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహెబ్, విరపాక్షి,సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ భూపేష్, ఏఐటియుసి తాలుకా అధ్యక్షుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

10 తరగతి పరీక్షలకు సర్వం సిద్దం -ఎంఈఓ

నందికొట్కూరు, మార్చి 14, ప్రబాతవార్త: ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్దం చేసినట్లు మండల విద్యాధికారి రామిరెడ్డి తెలిపారు. శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతు మండలంలో మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలలో 1436 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరిగే పరీక్షలు విద్యార్తులు అరగంట ముందుగానే చేరుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమరాలతో పాటు పోలీసు భందోబస్తు ఉంటుందని ఆయన తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్ నందు 115, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 186, శ్రీనవనంది హైస్కూల్ నందు 210, విజయవాణి హైస్కూల్ లో 208, శ్రీచైతన్య హైస్కూల్‌లో 218, జిల్లా పరిషత్ హైస్కూల్(బాలుర)లో 193, జిల్లా పరిషత్ హైస్కూల్ బ్రాహ్మణకొట్కూరు లో 306 మంది పాల్గొంటున్నారని ఎంఈఓ తెలిపారు. విద్యార్థులు సకాలంలో పాల్గొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు.

నియోజకవర్గంలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలి

: ఎమ్మెల్యే

పత్తికొండ, మార్చి 14, ప్రబాతవార్త: పత్తికొండ నియోజకవర్గ పరిదిలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా అదికారులు అప్రమత్తంగా ఉండి తగగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సంబంధజత అధికారులతో నీటి సమస్యపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు రానున్న వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఏ గ్రామంలో నీటి సమస్య ఉందో ఒక ప్రణాళిక తయారు చేసుకొని అక్కడికి వెళ్ళి పరిష్కారించాలని ఎమ్మెల్యే అధికారులకు దిశానిర్దేశం చేశారు.

విజిలెన్స్అధికారుల ఆకస్మిక తనిఖీలు

నందికొట్కూరు, మార్చి 14, ప్రబాతవార్త: పట్టణంలోని గ్యాస్ ఏజెన్సి కార్యాలయంతో పాటు పలు హోటళ్ళలో విజిలెన్స్ సి.ఐ.పవన్ కిషోర్ బృందం అకస్మిక తనిఖీలు చేశారు. శనివారం జరిగిన ఈ దాడులలో ఆత్మకూరు రహదారిలోని ఓ హోటల్ నందు రీఫిల్లింగ్ చేసేందుకు నిల్వ చేసిన ఆరు సిలెండర్లను పట్టుకొని సీజ్ చేశారు. గ్యాస్ లేదంటూ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సి.ఐ. తెలిపారు. యుద్దం కారణంగా గ్యాస్ కొరత ఉందని వస్తున్న పుకార్లను నమ్మవద్దని వారు తెలిపారు. పట్టుబడిన సిలెండర్లను వీఆర్వో వెంకటేశ్వర్లు పంచనామా చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎవో విశ్వనాథం, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్

పత్తికొండ, మార్చి 14, ప్రబాతవార్త: స్తానిక పిహెచ్‌సి లో శనివారం హెచ్‌పివి వా ఓయక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మెడికల్ ఆఫీసర్ డా.సుజాత మాట్లాడుతు మండల పరిదిలో 14 సంవత్సరాలు నడుస్తున్న వారికి మాత్రమే ఈ వ్యాక్సిన్ సౌకర్యం ఉంటుందని, ఈ వ్యాక్సిన్ ద్వారా పిల్లలకు గర్బాశయ క్యాన్సర్ భవిషత్తులో కాకుండా ఉంటుందని ఆమె తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్.సారిక, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సేవ కోసమే బిజెపిలోకి పార్థ్వి కన్స్ట్రక్టర్స్ ఎం.డి.తుగ్గలి నవీన్‌రెడ్డి

- కేంద్ర రాష్ట్ర నాయకత్వాల సమక్షంలో కాషాయ తీర్థం

తుగ్గలి, మార్చి 14, ప్రబాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆశయాలకు, ప్రదాని మోడీ నాయకత్వ పటిమకు ఆకర్షితులై తుగ్గలికి చెందిన పార్థ్వి కన్స్ట్రక్టర్ మేనేజింగ్ డైరెక్టర్ తుగ్గలి నవీన్‌రెడ్డి బిజెపిలో చేరనున్నారు. శనివారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు బిజెపి జోనల్ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బసవరాజు,ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, రాష్ట్ర ఆరోగ్య వాఖ మంత్రి సత్యకుమార యాదవ్ సమక్షంలో ఆయన అధికారికంగా పార్టీ సభ్యత్వం తీసుకోనున్నారు. శనివారం తుగ్గలి మండల కేంద్రం నుండిభారీ ఎత్తున వాహన శ్రేణితో విజయవాడకు బయలు దేరారు. దాదాపు 15 వాహనాల్లో 150 మంది కార్యకర్తలు, అనుచరులతో తరలివెళ్లడంతో తుగ్గలి ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సేవ చేయాలనే బిజెపిలో చేరుతున్నట్లు నవీన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, నరేష్, శంకర్‌బాబు.లక్ష్మణస్వామి, రంగయ్య. సురేంద్ర, గోవర్ధన్‌రెడ్డి, బ్రహ్మయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నవితరణకు విరాళం

మహానంది, మార్చి 14 ప్రభాతవార్త: మహానంది దేవస్థానంలోభక్తుల కోసం నిర్వహిస్తున్న అన్నవితరణ కార్యక్రమానికి రూ.10,116లు విరాళం వచ్చినట్లు సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి శనివారం తెలిపారు. మహానంది గ్రామానికి చెందిన భజంత్రి, మధుసూధన్ ఈ విరాళం అందజేసినట్లు తెలిపారు. దాతను స్వామివారి కండువాతో సన్మానించి బాండుతో పాటు ప్రసాదాలను అందజేశారు.

ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్బావ దినోత్సవం

ఆస్పరి, మార్చి 14, ప్రబాతవార్త: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆలూరు నియోజక వర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వెంకప్ప ఆదేవాల మేరకు మండల కేంద్రంలో గాంధీ పార్కులో కేక్‌కట్ చేసి వేడుకలను గనంగా నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అరవింద్‌కుమార్, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 2014లో మార్చి 14న జనసేన పార్టీని స్థాపించారని అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఒన్నె కార్యక్రమాలు చేపట్టారని, ప్రస్తుతం డిప్యూటి సి.ఎం.హోదాలో రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని, రాజకీయాల కోసం కాకుండా ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సాగుతున్నారని వారు కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పూజారి శ్రీనువాసులు, రాఘవేంద్ర, వినోద్, వీరేష్, హనుమేష్, జయరాం, అనిల్,, కలా ఓయణ్‌కుమార్, ఉరుకుందు, వీరస్వామి, నరేష్, హనుమంతు, దేవా, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు పట్టణంలో మెగా కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

- పలు కుసులు నమోదు - డియస్పీ వెంకటరామయ్య

ఆలూరు, మార్చి 14, ప్రబాతవార్త: ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మెగా కార్డెన్ దే సందర్బంగా డిఐజి కోయప్రవీణ్, జిల్లా ఎస్పీ వి.క్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ డివిజన్ డియస్పీ బి.వెంకటరామయ్య ఆధ్వర్యంలో శనివారం ఆలూరులో మెగా కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గుర్తించిన హాట్‌స్పాట్, ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు, ప్రదానంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంభందిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసు అధికారులు తెలిపారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో డియస్పీ వెంకటరామయ్య మాట్లాడుతు 147 మందిని తనిఖీలు, 136 వాహానాలు తనిఖీ, సరైన పత్రాలు లేని 42 వాహానాలను గుర్తించామని. అలాగే బైండవర్ కేసు నమోదు చేశామన్నారు. అనంతరం పోలీసు అదికారులు ప్రజలకు మారకద్రవ్యాల వలన కలిగే ఆరోగ్య సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలు, యువత భవిషత్ నాశనం వారు వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించి సమాచారం ఉంటే ఏపి ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బంది మరియు ప్రజలతో కలిసి ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్ రహితంగా మార్చడంలో ప్రజల సహాకారం ఎంతో అవసరమని వారు తెలిపారు. మొత్తం 48 పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలూరు సి.ఐ.రవిశంకర్‌రెడ్డి, ఎస్సై మన్మద విజయ్ తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి ఒంటిపూట బడులు

- ఎంఈఓ సుబ్బరామిరెడ్డి

గడివేముల, మార్చి 14, ప్రభాతవార్త; ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సుబ్బరామిరెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 7;45 గంటల నుంచి మధ్యాహ్నం 12;30గంటల వరకు తరగతులు కొనసాగుతాయన్నారు. పదోతరగతి పరీక్షా కేంద్రా ల్లో మాత్రం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలు నడుస్తా యన్నారు. పరీక్షలు లేనిరోజుల్లో యదావిధిగా ఉదయంపూట తరగతులు ఉంటాయని ఆయన వివరించారు.

నూతన ఈద్గా నిర్మాణం కోసం స్థల పరిశీలన

గడివేముల, మార్చి 14, ప్రభాతవార్త; నూతన ఈద్గా నిర్మాణం కోసం శనివారంనాడు ముస్లీం సోదరులు స్థల పరిశీలన చేశారు. ఈద్గా అనేది రంజాన్, బక్రీద్ పండగల నాడు ముస్లీంలు సామూహికంగా నమాజ్ (ప్రార్ధన) చేయడానికి ఉపయోగించే ప్రత్యేకమైన బహిరంగ ప్రదేశం. ఇది సాధారణంగా గ్రామశివారులో విశాలంగా ఉండే ప్రదేశం. మసీదుల కంటే ఇక్కడ ప్రార్ధన చేయడం సున్నత్ (ప్రవక్త సాంప్రదాయం)గా పరిగణించబడుతుంది. గడివేములలో పాత ఈద్గా వద్ద సరైన సౌకర్యాలు లేనందున గ్రామంలోని ముస్లీంలు అందరూ కలిసి గడివేముల నుంచి మంచాలకట్ట వెళ్లే రస్తాలోని రైస్ మిల్ వెనకాల మొల్ల అల్తాఫ్ పొలంలో కొత్త ఈద్గాను నిర్మించాలని సంకల్పించారు. ముస్లీం సోదరులు అందరూ కలిసికట్టుగా నిర్దిష్టమైన ప్రదేశాన్ని ఉదయం శుభ్రం చేశారు. ఈద్గాకు ఎంత స్థలం అవసరమయో పరిశీలించి అవసరమైన స్థలాన్ని అందరూ కలిసికట్టుగా కొనుగోలు చేయాలని మతపెద్దలు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

గడివేముల, మార్చి 14, ప్రభాతవార్త; మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుర నాగేశ్వరరెడ్డి, వెంకటేష్, పుల్లారెడ్డి, మద్దిలేటి పాల్గొన్నారు. జనసేన పార్టీ ఏర్పాటు, పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలపై వివరించారు. అలాగే జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉమ్మడి కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యుద్దం అపి శాంతి నెలకోల్పాలి

కొత్తపల్లి, మార్చి 14, ప్రభాతవార్త: ఇరాన్ ఇజ్రాయేల్ అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్దాన్ని అపీ శాంతి నెలకోల్పాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు తెలిపారు. ఆయన శనివారం మండల పరిధి శింగరాజుపల్లిలో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈసందర బ్ంగా వారు మాట్లాడుతూ దేశాల మధ్య జరుగుతున్న యుద్దాన్ని ఆపాలని యుద్దంలో అమాయక ప్రజలు బలౌతున్నారని యుద్దం వల్ల సామాన్యప్రజలపై అనేక ఆర్థికభారాలు పడుతున్నాయన్నారు. అనంతరం యుద్దంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళ్ల అర్పించి వీధుల వెంట టార్చీలతో శాంతిర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యేసన్న, దేవకుమార్, రైతు సంఘం నాయకులు దాసు, జాన్‌లు పాల్గొన్నారు.

6వ తరగతి చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం

ఆస్పరి, మార్చి 14, ప్రబాతవార్త: మండల పరిదిలోని పుటుకలమర్రి గ్రామం దగ్గర ఉండే ఏపి మోడల్ స్కూల్ లో 6వ తరగతి లో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సామిలా ఓ ప్రకటనలో తెలిపారు. 2026-2027 విద్యా సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 6వ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హతలు ఓసీ, బీసీ 01.09.2014 నుంచి 31.08.2016, అలాగే ఎస్టీ, ఎస్సీ 01.09.2012 నుంచి 31.08.2016 మద్యలో జన్మించి ఉండాలన్నారు.ఓసీబీసీ విద్యార్థులు రూ.200 చెల్లించి, అలాగే ఎస్టీ ఎస్సీ విద్యార్తులు రూ.125 చెల్లించి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ లోగా అన్‌లైన్ చేసుకొని ఆఫీసులో ఇవ్వాల న్నారు. ఏప్రిల్ 12వ ఏతీ ఆన్‌లైన్ చేసుకున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

కౌతాళం, మార్చి 14, ప్రభాతవార్త; మండలకేంద్రమైన కౌతాళంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం జనసేన నాయకులు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుకు డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకు కటింగ్ చేశారు. ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పుట్టిన పార్టీ జనసేన పార్టీ అని చెప్పారు. 2014 మార్చి 14న హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా పవన్‌కళ్యాణ్ ఈ పార్టీని స్థాపించాడన్నారు. కేవలం ఒక రాజకీయ ప్రత్యామ్నాయం మాత్రమే కాదు, వ్యవస్థలో మార్పు కోరుకునే లక్షలాది మంది యువత ఆశయాలకు ప్రతిరూపంగా పార్టీ నిలిచిందన్నారు. జనసేన అధినేత సిద్ధాంతాలు, భావాజాలాలు మెచ్చి ఎందరో యువకులు పార్టీలో చేరారన్నారు. జనసైనికులుగా మారి పార్టీకి, ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేస్తున్నారన్నారు. జనసేన నాయకుఉలు రాంబాబు, ఎస్.రాజు, స్వామిదాసు, దేవదాసు, చూడిభీమేష్, చిన్న, మహబూబ్, కూటమి నాయకులు కురువ వీరష్, రాజబాబు, ఉమేష్‌గౌడ్, నాగిరెడ్డి, గోపాల్, ఎమ్మార్పీఎస్ కౌతాళం మండలాధ్యక్షులు గుడికంబాలి ఆనంద్, కామవరం తిమోతి, బంటకుంట అల్లప్ప, సంతప్, మారేష్, అన్నమయ్య పాల్గొన్నారు.

ఎల్లార్తిలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సర్పంచ్

హొళగుంద, మార్చి 14, ప్రభాతవార్త; మండలంలోని ఎల్లార్తి గ్రామంలో శనివారం సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో హజరత్ షేక్షావలి సాహెబ్ హజరత్ షాషావలి సాహెబ్ దర్గా సన్నిదానంలో రంజాన్ పవిత్ర మాసంలో కఠోర ఉపవాస దీక్ష ఉన్న ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె.గిరి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలో ఉన్న ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరగప్ప, దాదావలి, రవి, షేక్షావలి, మెహబూబ్ జావీద్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

మంత్రాలయం, మార్చి 14, ప్రభాతవార్త; మండల పరిధిలోని ఎం.తండా గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిమ్మరాజు అన్నారు. శుక్రవారం గ్రామంలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. నూతనంగా వేసిన బోరును పరిశీలించారు. త్వరలోనే బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలన్నారు. ఇందుకు గ్రామ ప్రజలు కూడా అదధకారులకు సహకరించాలని కోరారు. వీరి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్‌కుమార్ ఉన్నారు.

పదవతరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతవరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి

కర్నూలు విద్య, మార్చి 14, ప్రభాతవార్త: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏరా ్ట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా. ఏ సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పదవతరగతి పబ్లిక్ పరీక్షల అంశంపై కలెక్టర్ ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16 నుంచి రాష్ట్రమంతటా పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో 37,331 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 160 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరకాల చర్యలు చేపట్టామన్నారు. పరీక్షల నిర్వహణ, భద్రత ఏర్పాట్లకు సంబందించి డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, సూపర్‌వైజర్లు, ఫ్లయింగ్‌స్వాడ్‌లను, ఇన్విజిలెటర్లను నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎస్కాట్ సౌకర్యం వాహానాలు ఏర్పాటు చేశామని సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ టివి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమీపంలోని జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయబడతాయన్నారు. ప్రశ్నపత్రాలను 34 పోలీస్ స్టేషన్లలో భద్రపరిచామన్నారు. వీటిని పరీక్ష రోజు ఉదయం 8 గంటలకు తెరిచి 8.30 కేంద్రాలకు చేరుస్తామన్నారు. పరీక్ష కేంద్రాల్లో తగిన గాలివెలుతురు ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కలెక్టర్ అల్ ద బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయలని కలెక్టర్ తెలిపారు. ఉదయం 9 గంటలకే పరీక్షకేంద్రం చేరుకోవాలని సూచించారు. అందువల్ల ఒత్తిడి ఉండదని సూచించారు.

ఘనంగా జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవం

ఆళ్లగడ్డ, మార్చి 14 ప్రభాతవార్త: ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ అవిర్భావ దినోత ్వం తాలూక జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగేల సూర్యానారాయణరెడ్డి, యువత నేత ఇరిగెల భరత్ కుమార్‌రెడ్డిల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ పతాకాన్ని ఇరిగేల సూర్యనారాయణరెడ్డి అవిస్కరించారు. అనంతరం 12 ఏళ్లుపూర్తిచేసుకొని 13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్బంగా ఇరిగేల సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అశించిన మార్పుకోసం సిద్దాంతాల కోసం ప్రతిజనసైనికుడు పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. జనసేన నాయకులు మాబు వుశేన్,డాలు రత్నమయ్య,మిద్దె రాంపుల్లయ్య, దూదేకుల బాబు, మా బాష, బండి హరి కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు కూటమి నాయకుల సమావేశం

మహానంది, మార్చి 14, ప్రభాతవార్త: శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలంలోని కూటమి నాయకులతో సమావేశాన్ని ఏరా ్టు చేసినట్టు మహానంది మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి శనివారం తెలిపారు. ఎమె ్మల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు మహానందిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం నిర్వ హించే ముఖ్యసమావేశానికి గ్రామ కమిటీఅధ్యక్షులు, యూనిట్ ఇంచార్జీలు బూత్ కన్వీనర్లు, మండలంలోని అన్ని గ్రామాల ముఖ్యనాయకులు హాజరుకావాలని కోరారు.

రూపాయికే రుచికరమైన భోజనం

- ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్

నంద్యాల, మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం పక్కన నాలుగు నెలలుగా ఒక్కరూపాయికే ప్లేట్ పుల్కా, కర్రీ, పప్పు, ఒక్కరూపాయికే జొన్న రొట్టె, పప్పు నిరంతరాయంగా కేవలం ఒక్కరూపాయికే రుచికరమైన భోజనం ప్రారంభించారు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్. ఎంతో మంది ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు తమ పనికొరకు వస్తుంటారు. అలాంటి వారందరికి కమ్మని రుచికరమైన భోజనం అతితక్కువ ధరలో అందించాలనే సదుద్దేశ్యంతో ఇప్పటికే పుల్కాలు, కలర్ రైస్, జొన్న రొట్టెలు అందిస్తున్న విషయం తెలిసిందే. నేటి నుండి కేవలం ఒక్కరూపాయికే భోజనం కూడ అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమాన్ని సజావుగా ముందుకు వెళ్లడానికి నంద్యాల నియోజకవర్గ పెద్దలు మా శ్రేయోభిలాషులు, స్నేహితులు ప్రజలు మాకు అన్నివిధాలుగా సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

స్థానికసంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్దంగా ఉండాలి

కర్నూలు విద్య, మార్చి 14 ప్రభాతవార్త: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్దంగా ఉండాలని జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ కోరారు. జనసేన పార్టీ అవిర్భవించి 12 సంవత ్రాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శనివారం నగరంలోని బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయం ముందు జనసేన పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. చింతా సురేష్ మాట్లాడుతూ 2014లో నిలబడ్డాం, 2019లో నిలబడ్డాం, 2024లో ప్రతి జనసైనికుడు శక్తికి మించి పనిచేసి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించుకున్నామని ఇదే శక్తితో క్రియాశీలక సభ్యత్వాలు నమోదుచేయాలని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులో భాగంగా వచ్చే స్థానాల్లో నిలబడి అభ్యర్థులను వందకు వందశాతం గెలిపించుకోవాలని కోరారు. జనసేన పార్టీ సభ్యత్వం పొందిన ప్రతికార్యకర్త కుటుంబానికి పవన్ కళ్యాణ్ అండగా ఉంటారన్నారు. శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పిబివి సుబ్బయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాద్, జనసేన వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు హర్షద్, నల్లమల రవికుమార్, చిప్పగిరి రాజశేఖర్, నాయకులు సంధ్య విక్రమ్‌కుమార్, జనసేన వీర మహిళా ప్రాంతీయ కమిటీ కోఆర్డినేటర్ హసీనా బేగం, షబ్బీర్, బజారి, జగదీష్, ధరణి, మోహన్, సుమలత, సుధాకర్, రవికుమార్, యల్లప్ప, అనిత శ్రీ, ఉషారాణి, ఝాన్సీ పాల్గొన్నారు.

16న భానకచర్లలో మల్టీ మెడికల్ క్యాంపు

పాములపాడు, మార్చి 14, ప్రభాతవార్త: ఈనెల 16న పాములపాడు మండలం కొత్తభానకచర్ల గ్రామంలో పారిశ్రామికవేత్త ఆవుకుల వెంకట నారాయణరెడ్డి, సర్పంచ్ ఆవుల జయసుధ స్వగృహం నందు కోరమాండల్, ఆవుకుల పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మల్టీమెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఆవుల జయసుధ తెలిపారు. ఆమె మాట్లాడుతూ కొత్త భానకచర్ల, పాత భానకచర్ల, గుండానట్టు, భానుముక్కల గ్రామాల ప్రజలకు వివిధ రకాల ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈశిబిరంలో అన్నిరకాల పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈవైద్యశిబిరంల కంటిచూపు, గైనిక్, షుగర్, బీపీ, గ్యాస్ వివిధ రకాల సమస్యలున్నవారు ఉచితంగా అన్నిరకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కంటి అద్దాలు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఇంటిపన్ను వసూలు వేగవంతం చేయాలి

- ఎంపీడివో భాగ్యలక్ష్మీ

రుద్రవరం, మార్చి 14, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరం, మరియు అయా గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎంపీడివో భాగ్యలక్ష్మీ పంచాయితీ కార్యదర్శులకు తెలిపారు. శనివారం ఈసందర్బంగా మండల కే ంద్రం రుద్రవరంలోని ఇంటిపన్నుల వసూలు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఇంటిపన్నులు సకాలంలో చెల్లించి గ్రామపంచాయితీల అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈమె వెంట పంచాయితీ కార్యదర్శులు వడ్డె రామకృష్ణ, షాహినూర్ బాష ఉన్నారు.

శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే కన్నడ భక్తాదులకు మెరుగైన వైద్య సేవలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : ఉగాది పండుగ సందర్బంగా శ్రీశైలం పాదయాత్రగా తరలివెళ్లే కన్నడ భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఆత్మకూరు అర్బన్ హెల్త్ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏఎన్ఎం జ్యోతి ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డి ఎం ఎండ్ హెచ్ ఓ వెంకటరమణ అర్బన్ హెల్త్ కేంద్రం వైద్యాధికారిని మారుఫ్ ఆసియా ఆదేశాలతో శ్రీశైలం పాదయాత్రగా తరలివెళ్లే మహారాష్ట్ర కన్నడ భక్తాదులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని అన్నారు శ్రీశైలంలో ఉగాది పండుగను పురస్కరించుకునేందుకు పాదయాత్రగా తరలి వెళ్లే కన్నడ భక్తాదులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు గాది పండగ సందర్భంగా శ్రీశైలం వెళ్లే పాదయాత్రికలకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నల్లమలలో.. కన్నడికల అభిరుచులు..!

: 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న శ్రీశైలం మల్టీపర్పస్ ట్రస్ట్.

: పాదయాత్రగా వెళ్లే భక్తులకు ఆకలి తీర్చేందుకే అన్నదాన సేవా కార్యక్రమాలు..

ఆత్మకూరు మార్చి 14 ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం శ్రీశైలంలో జరగబోయే ఉగాది బ్రహ్మోత్సవాలకు కర్ణాటక మహారాష్ట్ర భక్తుల ఆడపడుచుకు పుట్టింటి పట్టుచీర తో సారతో పాదయాత్రగా అడవి మార్గంలో వెళుతున్న పాదయాత్రలకు శ్రీశైలం మల్టీపర్పస్ ట్రస్ట్ ఆధ్వర్యం లో నల్లమల్ల అడవులో భోజన వసతులను నిర్వహించడం జరుగుతుందని మహారాష్ట్ర రాష్ట్రానికి కొల్లాపూర్ జిల్లాకుచెందిన ట్రస్ట్‌కమిటీ సభ్యులు ఎంఎస్ పటేల్ విట్టల్ మల్లి ప్రతి తేలి మంజునాథ్ మట్టి శ్రీశైలం పటేల్ 9 మంది కమిటీ సభ్యులతో అన్నదాన సేవా కార్యక్రమా లు సేవా కార్యక్రమాలు గత 20 సంవత్సరాల నుండి ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు దాదాపుగా ఈ సేవా కార్యక్రమాల్లో 200 మందికి పైగా స్వచ్ఛందంగా మహారాష్ట్ర భక్తులు పాల్గొంటారని వివరించారు. పాదయాత్రగా శ్రీశైలం వెళ్లే భక్తులకు 24 గంటలు అన్నదాన కార్యక్రమం చేపడుతూనే ఉంటామని తెలియజేశారు. ఈ అవకాశం భ్రమరాంబికా దేవి మల్లికార్జున స్వామి ఆశీస్సులతో శ్రీశైలం మల్టీపర్పస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. భక్తాదులకు మంచినీటి వసతులు ఉచితంగా మందుల పంపిణీ వేడి వేడిగా తయారుచేసిన భోజనం పాయసం వెజిటేబుల్ బిర్యాని చపాతి సాంబారు మజ్జిగతో పాటు గుమగుమలాడే ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందని తెలియజేశారు ఈ ట్రస్ట్ ద్వారా జరిగే సేవా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ పాద యాత్రలకు అన్నదాన కార్యక్రమాలకు అవకాశం కల్పించినందుకు శ్రీశైలం మల్టీపర్పస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

"ఎంపవర్మెంట్ ఆఫ్ డెఫ్ ఉమెన్" కార్యక్రమం

కర్నూలు అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని "ఎంపవర్మెంట్ ఆఫ్ డెఫ్ ఉమెన్" కార్యక్రమాన్ని కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన డెఫ్ ఉమెన్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని ఎస్.వి కాంప్లెక్స్‌లో ఉన్న ఎస్.వి రిజెన్సీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెవిటి మహిళలతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారికి ప్రోత్సాహం అందించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం మరియు సమాజం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా డెఫ్ ఉమెన్ సభ్యులు తమ సమస్యలు, అభిప్రాయాలను వెల్లడించగా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరిస్తామని ఎస్.వి. మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. మహిళల సాధికారత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కోరారు. కార్యక్రమంలో టి. రెవ్ సత్యవాణి (డెఫ్ ఎనేబుల్డ్ ఫౌండేషన్, విజయవాడ) హెల్త్ ట్రిప్‌పై అవగాహన కల్పిస్తూ ప్రత్యేకంగా ఉపన్యాసం ఇచ్చారు. అలాగే సయ్యద్ గౌస్ పాషా (ప్రెసిడెంట్, కర్నూలు డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆఫ్ ది డెఫ్), ఎస్. సుబుల్ బాషా (ప్రెసిడెంట్, నంద్యాల డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆఫ్ ది డెఫ్), ఎం. తేజస్విని, ఎన్. ధరణి కుమారి (ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆఫ్ డెఫ్ ఉమెన్), పి. లక్ష్మి (వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండిక్యాప్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్), షేక్ రిజ్వానా బేగం, ఎం. తేజేశ్వరి, జి. సౌజన్య, కె. సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన డెఫ్ ఉమెన్ ఆర్గనైజేషన్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెల్దుర్తి, మార్చి 14, ప్రభాతవార్త : స్థానిక జనసేన పార్టీ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ జిల్లా నాయకులు నాయకల్లు బాబ్జి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ పార్టీ ఇంచార్జ్ సిజి.రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన జిల్లా పార్టీ నాయకులు క్రాంతి కుమార్,జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి, జన సైనికులు కార్యకర్తల తో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు అక్కడే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు అందించారు. వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు ఇలా సేవా కార్యక్రమం చేయడం తమ నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నుంచి నేర్చుకున్నామన్నారు. జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సుధీర్, సాధిక్, జాకీర్, బాషా, షఫీ, అసర్, కళ్యాణ్, బాబు, బ్రహ్మం, బాలు, మధు, శేఖర్, ఆనంద్, సురేష్, రాజు, రమేష్, పుల్లగుమ్మి పరమేష్, తిరుమలేష్, హనుమంత్, గోవర్ధనగిరి పూల రంగడు, సోమరాజు, కలుగొట్ల ఆది, యాదరాళ్ల మహేంద్ర, పూసులూరు మాణిక్యం, మనోహర్, రత్నపల్లి రమణ, బోయనపల్లి హరి, పులి శేఖర్, సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

పెద్దకడబూరు, మార్చి 14, ప్రభాతవార్త : మండల కేంద్రమైన పెద్దకడబూరులో శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల నాయకులు జిలకర గణేష్ అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. మంత్రాలయం నియోజకర్గ నాయకులు జీలకర గణేష్, రామాంజనేయులు, యేసుబు మాట్లాడుతూ జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ వాడ, వాడ జనసేన జెండా ఎగరాలని ఇచ్చిన పిలుపు మేరకు నేడు పెద్దకడబురు మండల కేంద్రంలో జెండా ఎగురవేయడం జరిగింది అని, జనసేనాను ప్రతి మండలా లలో బలోపేతం చేసి రానున్న స్థానిక ఎన్నికలలో నిలబడి జనసేన సత్తా చూపిస్తామని అన్నారు. 2014 పార్టీని స్థాపించి ఇప్పటి వరకు కూడా నిబద్ధత, నిజాయితీ, విలువలతో కూడిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని, 2024 లో పోటి చేసి 100 శాతం స్ట్రైక్ రేట్ కలిగిన ఏకైక పార్టీ కూడా జనసేన అని గుర్తు చేశారు. అలాగే భవిష్యత్తులో జనసేన లేకుండా రాష్ట్ర రాజకీయాలే కాదు దేశ రాజకీయాలు కూడా ఉండవని అన్నారు. జనసేన నాయకులు సుభాన్, మహాదేవ, గోపాల్, విరూపాక్షి, సాయిబన్న, ఆలం భాష, రామాంజి, రాంప్రసాద్, అబ్దుల్లా, ఆకాష్, పాల్గొన్నారు.

ఉగాది బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు క్యూలైన్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

శ్రీశైలం ప్రాజెక్టు, మార్చి 14, ప్రభాతవార్త : శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం నందు ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ శనివారం నాడు భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శించుకునేందుకు లక్షలాది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను పరిశీలించిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పై సిబ్బందికి తగు సూచనలు చేశారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని గుడి ప్రవేశ మార్గం నందు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధినిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. భక్తులకు పోలీస్ వారు సూచించే మార్గనిర్దేశాలను అనుసరిస్తూ సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. దేవస్థాన అధికారులు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా పాల్గొన్నారు.

ప్రజలు ఇంటిపన్నుచెల్లించి సిబ్బందికి సహకరించాలి



పగిడ్యాల, మార్చి 14,ప్రభాతవార్త : ప్రజలు ఇంటిపన్ను చెల్లించి సిబ్బందికి సహకరించాలనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం అన్నారు. శనివారం పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామ పంచాయతీ, ప్రాతకోట గ్రామ పంచాయతీలలో పీఎస్‌లు ఇంటిపన్నువసూలు కార్యక్రమం చేపట్టారు. నెహ్రూనగర్ గ్రామ పంచాయతీలో పీఎస్‌లు వీరన్న యాదవ్, చంద్రశేఖర్, ఇంటింటికి వెళ్లి ఇంటిపన్ను వసూలు చేస్తుండగా డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం పర్యవేక్షించగా, ప్రాతకోట గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ఇంటిపన్ను వసూలు కార్యక్రమాన్ని ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ పర్యవేక్షించారు. ఇంటిపన్ను వసూలు నె హ్రూనగర్, ప్రాతకోట గ్రామపంచాయతీలలో వెనకబడి వుండటంతో రెండవ శనివారం సెలవు ఉన్నప్పటికి ఇంటిపన్ను వసూలు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఆదివారం నాటికి ఇంటిపన్ను 90శాతం వసూలు చేయాలనీ జిల్లా అధికారుల నుండి ఆదేశాలు ఉన్నాయి. దీంతో టార్‌గెట్‌ను పూర్తిచేయడానికి ఉదయం నుండి సాయంత్రం దాకా ఇంటింటికి వెళ్లి ఇంటిపన్ను వసూలు చేస్తున్నారు. ఎంపడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం మాట్లాడుతూ ప్రజలు ఇంటిపన్ను చెల్లించి సిబ్బందికి సహకరించాలనీ కోరారు. పీఎస్‌లు కూడా సకాలంలో ఇంటి పన్ను వసూలు తప్పనిసరిగా చేయాలనీ జిల్లా అధికారులు కూడాను ఇంటి పన్ను వసూలు విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారనీ, ఈ విషయాన్ని గమనించి ఇంటిపన్ను వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహించరాదనీ పీఎస్‌లకు సూచించారు. నెహ్రూనగర్ పంచాయతీ కార్యదర్శులు వీరన్నయాదవ్, చంద్రశేఖర్, ప్రాతకోట పంచాయతీ కార్యదర్శి ఖాసీం పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 98 కేసులు పరిస్కారము

కోవెలకుంట్ల, మార్చి 14,ప్రభాతవార్త : హైకోర్టు అదేవాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెగా లోక్ అదాలత్ నిర్వహించారు అందులో బాగంగా కోవెలకుంట్ల జూనియర్ సివిల్ కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించారు ఇందులో 98 కేసులకు పరిస్కరించారు. ఇందులో సివిల్ కేసులు 10ఐపిసి కేసులు 12 యస్‌టిసి కేసులు 770, ఎక్సైజ్ కేసులు9 పియల్‌సి కేసులు 15, ఐపిసి అడ్మిడెడ్ కేసులు12 మొత్తం 98 కేసులకు జర్జి పరిస్కారము చూపారు.

ఉరుకుంద ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

ఆదోని క్రైమ్, మార్చి 14, ప్రభాతవార్త: ఆదోని మహాయోగి లక్ష్మమ్మ బ్యాంక్ చైర్మన్ రాయచోటి సుబ్బయ్య శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం పాలకమండలి సభ్యులు (డైరెక్టర్) శ్రీ సనగుండ్ల చిన్న రంగస్వామి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ మీకు ఉరుకుంది ఈరన్న స్వామి సేవఅవకాశం రావడం అదృష్టంగా భావిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈరన్న, ప్రముఖులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి

నంద్యాల,మార్చి 14,ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల పట్టణము మంచి నీళ్ల బావి వీదికి చెందిన అరీఫ్ అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడిన బార్య బంధువులు అంటున్నారు. వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణ మంచి నీళ్ల బావి వీదికి చెందిన అరీఫ్ అనే వ్యక్తి శుక్రవారము మద్య సేవించి బార్య పిల్లలతోఘర్షణ పడ్డారు. అనంతరము తాను ఇక తిరిగి రానని చెప్పి వెళ్లాడని బార్య రోదించింది. అనునిత్యము ఇలా జరుగుతుందని అనుకున్నాము కాని ఈ రోజు కుందూ,నదిబ్రిడ్జి కిందశవమై కనిపించాడని తనభర్త మృతిపై అనుమానము ఉందని ఎవరో కొట్టి చంపి అక్కడ పడవేశారని పోలీసులకు పిర్యాదు చేశారు.

తస్లీమాకు అభినందించిన ఎమ్మెల్యే

ఆదోని టౌన్, మార్చి 14, ప్రభాతవార్త; యోగి వేమన విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా స్వర్ణ పతకం పొందిన సోదరి ఎస్.కె.తస్లీమాకు స్వయానా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి శనివారం ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఒక అమ్మాయి అయ్యి ఉండి కూడా ఎంతో కష్టపడి ఎన్నో రాత్రులు నిద్రను వదులుకుని 2 గోల్డ్‌మెడల్‌లు సాధించడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రుల కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మైనార్టీ సమాజంలో ఉన్న బాలికలను ప్రతిఒక్కరూ చదివించాలని ఆకాంక్షించారు. అలాగే మీ గళాన్ని మహిళల అభ్యున్నతికి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై మీ కలంతో పోరాడాలని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

పది పరీక్షలకు నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

దేవనకొండ, మార్చి 14, ప్రభాతవార్త; ఈనెల 16వ తేదీ నుంచి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు దేవనకొండ మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ విజయనిర్మలాదేవి శనివారం తెలిపారు. దేవనకొండ జెడ్పీహెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో 329, దేవనకొండ కేజీబీవీ పాఠశాలలో 121, జెడ్పీహెచ్ఎస్ తెర్నెకల్-ఏ సెంటర్‌లో 252, జెడ్పీహెచ్ఎస్ తెర్నెకల్-బీ సెంటర్‌లో 248 మంది విద్యార్థులను పరీక్షలు రాసేందుకు కేటాయించామన్నారు. మొత్తం 950 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వనున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు, వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు.

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆదోనిలీగల్, మార్చి 14, ప్రభాతవార్త; రైళ్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అపరిచితుల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదోని రైల్వే ఆర్‌పీఎఫ్ ఎస్ఐ బి.మల్లేశ్వరయ్య పేర్కొన్నారు. శనివారం ఆదోని రైల్వేస్టేషన్‌లో రైల్వే ప్రయాణికులతో సమావేశమై అవగాహన సదస్సు నిర్వహించారు. రైలులో ప్రయాణించేటప్పుడు సాటి ప్రయాణికులు అపరిచితుల నుంచి ఎలాంటి తినుబండారాలు తీసుకోకూడదన్నారు. కదులుతున్న రైళ్లలో ఎక్కడం, దిగడం చేయకూడదన్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రయాణించే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఏదైనా ఇబ్బందులు కలిగినప్పుడు లేదా మెడికల్ ఎమర్జెన్సీ అవసరమైనప్పుడు వెంటనే 139 ఫోన్ నంబర్‌లకు ఫోన్ చేసి విషయం తెలియజేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న రైల్వేస్టేషన్ ఆర్‌పీఎఫ్‌లకు తెలియజేయాలన్నారు. రైల్వేగేట్ వేసినప్పుడు ద్విచక్ర వాహనదారులు వాహనాలను రైల్వే గేట్ కింద అవతలకు దాటించడం ప్రమాదకరమని, చట్టరీత్యా నేరమన్నారు. రైల్వే ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకోవాలన్నారు. రైల్వే నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మల్లేశ్వరయ్య హెచ్చరించారు.

నిత్యన్నదాన వితరణకు రూ.లక్ష విరాళం

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి14, ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు విజయవాడ రూరల్ ఎన్.టి.ఆర్.జిల్లా వాస్తవ్యులు నితిన్ శ్రీనివాస్ అనుదాత రూ.1,1,100/-ల విరాళమును శనివారంనాడు పర్యవేక్షకుడు కె.శివప్రసాద్‌కు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

ఎలుగుబంటి దాడి ఒకరికి గాయాలు

కొత్తపల్లి, మార్చి 14, ప్రభాతవార్త: ఓ వ్యక్తిపై ఎలుగుబంటి దాడిచేసిన సంఘటన శనివారం సాయంత్రం చదరంపెంట గూడెం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంకన్న అనే వృద్ధుడు గూడెం సమీపంలో బొ రెచర్ల కాల్వలో స్నానం చేసి బట్టలు శుభ్రం చేసుకునేందుకు వెళ్లాడు. కాల్వలో స్నానం చేసేందుకు దిగుతుండగా ఎలుగుబంటి వెనకవైపు నుంచి వచ్చి అకస్మాత్తుగా దాడిచేయడంతో చేతికి, కాలికి స్వల్పగాయాలపాలయ్యాడు. ఆ వృద్ధుడు వెనుతిరిగి ఆ ఎలుగుబంటితో పోరాడి స్వల్పగాయాలతో బయటపడ్డారు. గాయపడిన అటవీశాఖ సిబ్బంది, ఆత్మకూరు ఆసుపత్రిలో చికిత చేయించారు. చేతికి, కాలికి

నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు మంత్రి దంపతులకు ఆహ్వానం

బనగానపల్లె, మార్చి 14, ప్రభాతవార్త: జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రంగా పేరుగాంచిన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి దంపతులకు ఆలయ అధికారులు ఆహ్వాన పత్రికను అందజేశారు. బనగానపల్లె పట్టణంలోని మంత్రి స్వగృహంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లకాలువ శ్రీనివాస రెడ్డి, ఆలయ డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ పి.వి కుమార్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి కలిసి మంత్రివర్యులు బి.సి. జనార్ధన్ రెడ్డి మరియు ఆయన సతీమణి బి.సి. ఇందిరమ్మ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. బనగానపల్లె పట్టణం మాజీ సర్పంచ్ బి.సి రాజా రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అమ్మవారి రాయబారాది మరియు జ్యోతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉగాది ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసరాల్లో చలువపందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి భక్తులకు అమ్మవారి దర్శనం త్వరగా జరి గేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగాది బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనంచేసుకొని ఆమె ఆశీస్సులుపొందాలని మంత్రి కోరారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

ఆత్మకూరు, మార్చి 14, ప్రభాతవార్త : పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలకు వేసవి కాలంలో మంచినీటి వసతులు కల్పించేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో మున్సిపల్ కమిషనర్ ఓబులేసు పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల సూపర్డెంట్ సయ్యద్ ఉమర్ భాష తో కలిసి ఆత్మకూరు సింగల్ విండో చైర్మన్ ఎ. షహబుదీన్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ అధికంగా మంచి నీళ్లను, మజ్జిగను, ఇతర పానీయాలను తీసుకోవాలని తెలియజేశారు ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు. జనసేన నాయకులు శ్రీరాములు, క్లస్టర్ ఇన్చార్జిలు రాజా రెడ్డి, దినకర్, మాజీ ఎంపీటీసీ లింగస్వామి, నాయకులు కార్పెంటర్ మున్నా,మా భాష, స్వామి రెడ్డి, సలాం, జబ్బర్, ముర్తుజా, జహూర్, ఖాదర్, మాలిక్, ఫారూఖ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ఆత్మకూరు, మార్చి 14, ప్రభాతవార్త : నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గం ఆత్మకూరు పట్టణం లో శనివారం గౌడ్ సెంటర్లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జన సైనికులు పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ కర్నాటి శ్రీరాములు అధ్యక్షతనలో కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా జన సైనికులతో కలిసి కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన ముఖ్య నేతలు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను మెచ్చే విధంగా జనసేన సభ్యత్వాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు నియోజకవర్గంలో గతం లో కన్నా మిన్నగా సభ్యత్వాలు నమోదు అవుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకోసం , జనసైనికులందరు కృషి చేసి ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ చూడాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు తెలియజేశారు వీర మహిళలు సుకన్య యాదవ్, ప్రవల్లిక యాదవ్, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరభద్రుడు, హరీష్, రాజశేఖర్, అరుణ్, రాజేష్ యాదవ్ , రామారావు, ప్రవీణ్ , ఖాజా హుస్సేన్ , నాగరాజు, లడ్డు శ్యామ్ , అంజి, వెంకటరమణ పాల్గొన్నారు

లోక్ అదాలత్‌లో 4857 కేసులు పరిష్కారం

ఆదోనిలీగల్, మార్చి 14, ప్రభాతవార్త; రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 4857 కేసులు పరిష్కారమయ్యాయని రెండో అదనపు జిల్లా కోర్టు జడ్జి పి.జె.సుధ తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వీటిలో పెట్టి కేసులు 4684, మనీషూట్లు 27, ఎక్సైజ్ 39, క్రిమినల్ కేసులు 39, ఎంసీ 01, డీవీసీ 1, చెక్‌బౌన్స్ 5, యాక్సిడెంట్ 10, ఈపీలు 47తో పాటు మరిన్ని కేసులు కలిపి మొత్తం 4684 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. రాజీ కాబడే పరిష్కార దశలో ఉండే కేసులతోపాటు బ్యాంకు వ్యవహారాలు, పెట్టి కేసులు మొత్తం కలిపి దాదాపుగా 4857 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. రాజీ కాబడే కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కార మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సుభాష్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

21న పెద్దహ్యాటలో మండలస్థాయి కబడ్డీ పోటీలు

హొళగుంద,మార్చి 14, ప్రభాతవార్త; మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో శ్రీ బంగారమ్మదేవి, కొల్లాపురమ్మదేవి, సుంకులమ్మదేవి దేవర సందర్భంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు మేనేజ్‌మెంట్ సభ్యులు శనివారం తెలిపారు. ఆసక్తి గల టీంలు ఈనెల 21వ తేదీలోపు జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 22వ తేదీన ఆదివారం సాయంత్రం 4 గంటలకు కబడ్డీ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. సెమీ ఫైనల్ 23వ తేదీన జరుగుతుందన్నారు. పెద్దహ్యాట గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి మైదానం లో క్రీడలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 7093144891, 8297491992, 6300024892, 8688858934 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

రాకేష్‌రెడ్డి చేతులమీదుగా చెక్కులు పంపిణీ



మంత్రాలయం, మార్చి 14, ప్రభాతవార్త; మండల పరిధిలోని సూగూరు గ్రామ లబ్ధిదారులకు టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి తనయులు రాకేష్‌రెడ్డి చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో గ్రామానికి చెందిన దేవేంద్రకు రూ.71,258, బోయ సుంకమ్మకు రూ.55,758, షేక్‌బాషాకు రూ.37,724, అలాగే మాదిగ నాగప్పకు రూ.32,500 మొత్తం నలుగురికి గానూ రూ.2.87 లక్షల చెక్కులను అందజేశారు. పేదల కుటుంబాలను ఆదుకున్నందుకు ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి కుటుంబ సభ్యులకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్రకమంలో టీడీపీ నాయకులు గోపాల్, ఇశ్రాయేలు, సాగునీటి సంఘం అధ్యక్షులు నరసింహులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఉత్తర అమెరికా ప్రత్యేకప్రతినిధిగా కోమటి జయరాం

మంత్రాలయం, మార్చి 14, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన ప్రవాస ఆంధ్రుల వారధి కోమటి జయరాంను ఆత్మీయ అభినందన సభలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, జోనల్ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించి అభినందనలు తలెఇపారు. ప్రవాస ఆంధ్రులు మరియు రాష్ట్ర అభివృద్ధి మధ్య వారధిగా జయరాం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

బహిరంగ వేలము నోటీసు

కౌన్సిల్ తీర్మానము నెం.479, తేది 31-01-2026నకు లోబడి ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియచేయునది ఏమనగా నందికొట్కూరు పురపాలక సంఘమునకు చెందిన వారపు సంత మార్కెట్టు, దిన కూరగాయల మార్కెట్టు, బస్టాండ్ ఫీజులు, జంతు వధశాల మరియు మాంసపు మార్కెట్టు కిస్తులకు సంబంధించిన రుసుమును వసూలు చేసుకొను హక్కును తేది : 01-04-2026 నుండి ఒక సంవత్సర కాలమునకు అనగా తేది : 31-03-2027 వరకు లీజు హక్కు పొందుటకు నందికొట్కూరు పురపాలక సంఘ కార్యాలయము జై కిసాన్ పార్క్ నందు తేది : 23-03-2026 సోమవారము ఉదయము : 11-00 గంటల నుండి బహిరంగ వేలము నిర్వహించబడును. ఈ క్రింది తెలిపిన మేరకు ఆయాపద్దులకు కట్టవలసిన ధరావత్తు, సాల్వెన్సీ ఇతర వివరములు ఈ దిగువన తెలుపబడినవి.

వ.నెం.	పద్దు వివరము	కట్ట వలసిన వేలము ధరావత్తు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్	తుది పాట మొత్తం పై కేంద్ర ప్రభుత్వ సేవా పన్ను (జి.యస్.టి.)
1	వారపు సంత మార్కెట్టు	రూ. 6.00 లక్ష	రూ. 5.00 లక్ష	18 %
2	దిన కూరగాయల మార్కెట్టు	రూ. 6.00 లక్ష	రూ. 5.00 లక్ష	18 %
3	బస్టాండ్ ఫీజులు	రూ. 5.00 లక్ష	రూ. 5.00 లక్ష	18 %
4	జంతు వధశాల	రూ. 1.50 లక్ష	రూ. 2.00 లక్ష	18 %
5	మాంసపు మార్కెట్టు	రూ. 1.50 లక్ష	రూ. 2.00 లక్ష	18 %

పై తెలిపిన విధంగా షరతులకు లోబడి అసక్తి గల వారందరూ నిర్దేశించిన వేలం ధరావత్తు కార్యాలయము నందు చెల్లించవలెను. మునిసిపల్ కమీషనర్ వారి ద్వారా మాత్రమే పొంది హాజరు పరచవలెను. వేలము షరతులు తదితర విషయములు ఆఫీసు పని చేయు వేళలలో వచ్చి తెలుసు కొనవచ్చును.

- ఇట్లు కమీషనర్, నందికొట్కూరు మునిసిపాలిటి.

రాజకీయ నిరుద్యోగులకు పునరావాసకేంద్రంగా బాలల హక్కుల కమిషన్

- నిబంధనలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం
- అనర్హునికి చైర్మన్ గిరి - ఇందుకేనా ఇనాళ్లు సాగదీత అంటున్న సంఘాలు
- ధరఖాస్తు చేయనివారికి పదవి కట్టబెట్టినట్టు ప్రచారం
- న్యాయపోరాటానికి సిద్ధమంటున్న బాలల హక్కుల సంఘాలు

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధిః ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్‌సిపిసిఆర్) నియామకం రాష్ట్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను మరోసారి తేటతెల్లం చేసింది. "నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు" అన్నట్లు వ్యవహారిసో _ంది కూటమి ప్రభుత్వం. స్వార్థరాజకీయాల కోసం బరితెగించి రోజు రోజుకు నిసిగ్గుగా పాలన సాగిస్తోంది. ఆదర్శంగా నిలవాల్సి న కమిషన్ భర్తీని రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చివేసింది. ఏడాది కాలంగా పలుమార్లు నోటిఫికేషన్‌లో మార్పులు చేసింది. ఇష్టానుసారంగా అనవసర సవరణలు తీసుకొచ్చింది. నిబంధనలు తుంగలో తొక్కి రాజకీయ నిరుద్యోగులకు పెద్దపీట వేసింది. కూటమి ప్రభుత్వ తీరును జీర్ణించుకోలేని బాలల హక్కుల సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. జీవో ఎప్పుడెప్పుడా అని ఊరించి చివరికి ఇలా చేశారని సామాజిక కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. ఎంపికైన వారిలో కొందరు దరఖాస్తు కూడ చేయలేదని ప్రచారం సాగుతోంది. పూర్తిగా రాజకీయ కోణంలో కమిషన్లను భర్తీచేయడం పట్ల మేధావులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. గత టీడీపీ పాలనలో కమిషన్ సభ్యులుగా పనిచేసిన ఇద్దరికి ఈసారి కూడ అవకాశం ఇవ్వడం పట్ల పెద్ద ఎత్తున విమర్శలు రేగుతున్నాయి. తగిన విద్యార్హతలు లేని వ్యక్తికి పదే పదే అవకాశాలు ఇస్తుండడం తెలుగుదేశం వైఖరిని సామాజికవేత్తలు ప్రశ్నిస్తున్నారు. కొత్తసభ్యునిగా నియమితులైన ఒకరు టీడీపీ నాయకుడు కాగ, గతంలో జడ్పీటీసి సభ్యునిగా పనిచేశారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అధ్యక్షతన ఇంటర్వ్యూ బోర్డు ఏర్పాటు చేశారు. బోర్డు సభ్యులుగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ ప్రతిపాదించిన ఒక శాసన సభ్యురాలు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచించిన హైకోర్టు జడ్జి ఒకరు వ్యవహారించారు. ఐదు రోజుల పాటు సాగిన ముఖాముఖీ గత ఏడాది డిసెంబరు 20న ముగిసింది. ఎట్టకేలకు తాము అనుకున్న వారికే పదవి దక్కేలా కూటమి నేతలు పావులు కదిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు నాలుగు, గుంటూరు జిల్లాకు రెండు, రాయలసీమకు ఒకటి దక్కింది. ప్రభుత్వ వైఖరి పట్ల బాలల హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎంపిక జరిగిన అన్యాయం పట్ల న్యాయపోరాటానికి సన్నద్ధమవుతున్నాయి.

రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మత పెద్దలకు దుస్తులు పంపిణీ

: మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు ఇఫ్తార్ విందుకు ముస్లిం మైనార్టీలకు ఆహ్వానం

బనగానపల్లె, మార్చి 14 ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి ముస్లిం మత పెద్దలకు దుస్తులు పంపిణీ చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ బనగానపల్లె పట్టణంలోని పలు మసీదులను మంత్రి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలైన మోజామ్‌లు, ఇమామ్‌లకు దుస్తులు అందజేసి వారి ఆశీర్వాదాలు పొందారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం మైనార్టీ సోదరుల కోసం మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి ప్రతి ఏడాది తన సొంత నిధులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో నేడు ఆదివారం మార్చి15 న నిర్వహించనున్న ఇఫ్తార్ విందుకు ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులను మంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

ఇసుక డంప్‌యార్డు వద్ద ఉద్రిక్తత

: అధికార పార్టీలో రెండు వర్గాల మధ్య ఘర్షణ

నంద్యాల, మార్చి 14,ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల నియోజక వర్గంలో అదికార పార్టీలో రెండు వర్గాలు ఉండటముతో నిత్యము ప్రతి విషయానికి రెండు వర్గాలు విడిపోయి ఘర్షనలు పడుతున్నారు. అలాంటి సంఘటనే శనివారము ఉదయమే ఇసుకు డంప్ యార్డు వద్ద ఉదృక్తత చోట చేసుకుంది. అయ్యాలూరు మెట్ట వద్ద ఇసుక డంప్ యార్డును ప్రభుత్వంఏర్పాటు చేసింది. అయితే శనివారము ఉదయము తెలుగుపార్టికి చెందిన ఒక వర్గానికి చెందిన టిప్పర్లను మరో వర్గం కార్యకర్తలు అడ్డుకున్నారు. దీనితో అ వర్గం కూడాఅవతలి వర్గానకి చెందిరన లారీలను అడ్డుకోవడముతో రెండు వర్గాల మధ్య ఉదృక్త త పరిస్థితి నెలకొంది, ప్రస్తుతానికి పరిస్థితి సద్దుమనిగిన ఎప్పుడు ఏమి జరుగుతోందని అంటున్నారు.

వికలాంగుడికి అండగా నిలిచిన.. బీసీ ఇందిరారెడ్డి

కొలిమిగుండ్ల, మార్చి 14, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శనివారం టీడీపీ కార్యకర్త గూలి రామచంద్రారెడ్డి ఆహ్వానం మేరకు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి బీసీ ఇందిరారెడ్డి రైలు ప్రమాదంలో రెండుకాళ్ళ కోల్పోయిన వికలాంగుడు నాకు పెన్షన్ మంజూరు కాలేదని చౌదయ్య బీసీ ఇందిరారెడ్డికి విన్నవించుకున్నారు. స్పందించిన ఆమె చౌదయ్య పరిస్థితిని సానుభూతితో ప్రభుత్వం పెన్షన్ మంజూరయ్యే వరకు తన సొంత నిధుల నుండి ప్రతినెల రూ.3 వేలు ఆర్థికసాయం అందిస్తానని హామి ఇచ్చి వెంటనే రూ.3 వేలు నగదును అందజేశారు. వికలాంగునికి అండగా నిలబడడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చౌదయ్యకు పెన్షన్ త్వరగా మంజూరయ్యేలా కృషిచేస్తానని ఆమె భరోసా ఇచ్చారు. గ్రామస్థులు ఆమె సేవాభావాన్ని అభినందిస్తు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, గూలి నాగేశ్వర్‌రెడ్డి, ఉలువల ప్రసాద్, ఎద్దుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ రుసుముల వసూళ్లు ముమ్మరం చేయండి

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 14 ప్రభాతవార్తః నగరంలో వ్యాపారస్థులు తమ ట్రేడ్ లైసెన్స్‌లను పాత రుసుముల ప్రకారమే రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించిన నేపథ్యంలో ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లను ముమ్మరం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అదేశించారు. శనివారం పారిశుద్ధ్య తనిఖీదారులు, కార్యదర్శులుతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ రుసుముల పెంపుదలను నిలిపివేయాలని గత నెల 6న మంత్రి టీజీ భరత్ అదేశించారని అందుకు అనుగుణంగా కర్నూలు నగర పాలక సంస్థ ప్రభుత్వం దృష్టికి విషయం తీసుకువెళ్లినట్లు తెలిపారు. పరిపాలన అనుమతులు, సాంకేతిక సమస్యలను అధిగమించి పాత ధరలను యథాతథంగా వసూలు చేసేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఈనెల 31 వరకు గడువు ఉంటుందని అనంతరం అపరాధరుసుముతో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈకాన ఫ్రెన్స్‌లో ప్రజారోగ్యధికారి డా.నాగప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపటి నుండి జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నంద్యాల,మార్చి 14,ప్రభాతవార్తప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి జరుగనున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిఈఓ జనార్ధనరెడ్డి చెప్పారు. శనివారము ప్రభాతవార్త ప్రతినిదిలో అయన మాట్లాడుతూ మార్చి 16 నుండి ఏప్రిల్1 వరకు జరుగనున్న ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 నుండి 12.45 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాఓ మొత్తం 130పరీఓ కేంద్రాలు ఏర్పాట్లు చేసి 25035 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపడెంట్ ఒక డిపార్టుమెంటల్ అదికారిని నియమించడము జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ కు 30 సిట్టింగ్ స్క్వాడ్లు 6 ఫ్లయింగ్ స్క్వాడ్లు 12 రూటు అదికారులు అదనముగా మరో 12 అడిషనల్ రూట్ అదికారులను నియమించినట్లు చెప్పారు.పరీక్షలు పారదర్శికంగా ప్రశాంత వాతావరహులో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని డిఈఓ జనార్ధనరెడ్డి స్పష్టము చేశారు.

పనితీరు మెరుగుపరుచుకొని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

- ప్రతిశాఖ సమన్వయంతో లక్ష్యాల సాధనకు కృషిచేయాలి : జిల్లా కలెక్టర్

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధిః జిల్లా సమగ్ర అభివృది ్ధ సాధనకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తు పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాలులో ప్రజా సానుకూలత ముఖ్య అభివృద్ధి సూచికలు నియోజవకర్గాల ప్రత్యేక సమస్యలపై జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల పనితీరు ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించగా నంద్యాల జిల్లా కాంపోజిట్ ర్యాంకులో 6వస్థానంలో నిలిచి లీడర్స్ కేటగిరిలోస్థానంసంపాదించడం అభినందనీయం అన్నారు.

జిల్లా ఆర్థికవృద్ధికి ప్రణాళికలుః రాష్ట్రస్థాయి ఆర్థిక వృద్ధిలో నంద్యాల జిల్లా వాటాను పెంచేందుకు వివిధ రంగాల్లో సమగ్ర ప్రణాళికలు అమలుచేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో జిడిపి సహకారంలో 22వ స్థానంలో ఉన్నజిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకోవడం ప్రగతిని సూచిస్తుందన్నారు. రాబోయే కాలంలో జిల్లా ఆర్థికవృద్ధిని మరింత పెంచేలక్ష్యంతో కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసారంగంలో గణనీయమైన పురోగతిః జిల్లాలో వ్యవసాయరంగంలో సానుకూల పురోగతి నమోదు అయిందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది రూ,4,400 కోట్ల నుండి ఏడాది సుమారు రూ.7500 కోట్లకు పెరిగినట్లు తెలిపారు సాగువిస్తీర్ణం కూడ గణనీయంగా పెరగడంతో పాటుబీడు భూములు సాగులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత ్వ సంక్షేమ పథకాల అమలు ప్రజలకు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన పంపిణి సంక్షే సేవలు మరియు ప్రజా సేవల అమలులో పారదర్శకత, సమయపాలన, మర్యాదపూర్వకసేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపాలన్నారు. ముఖ్యంగా తక్కువ రేటింగ్ మొదటి పది విభాగాలు మరియు 75 శాతం కంటే తక్కువ రేటింగ్ పొందిన శాఖలను గుర్తించి వాటి పనితీరు మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులనుఅదేశించారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరచడం, ఉపాధ్యాయుల హాజరు, బోధన నాణ్యత, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. .జిల్లాలోని 50శాఖల పనితీరును విశ్లేషించి వాటికి గ్రేడింగ్ ఇచ్చారని సహకార అటవీ ఆహారశుద్ది శాఖలు అత్యల్ప పనితీరుతో సీగ్రేడ్‌లో నిలిచాయన్నారు.

జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం..!

: ఆవిష్కరణ చేసిన రేఖగౌడ్

ఎమ్మిగనూరు క్రైం, మార్చి 14 ప్రభాతవార్త : జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక గ్రామ, మండల కేంద్రాల్లోనే నిర్వహించాలనే పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పిలుపును అందుకొన్న జనసేన నాయకులు కార్యకర్తలు ఎమ్మిగనూరు నియోజక వర్గ ఇంచార్జ్, శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యురాలు రేఖా గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సోమప్ప సర్కిల్, ఇందిరా నగర్ కాలనీల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఇందిరా నగర్ నందు దాదాపు 100 మంది మహిళలతో కలిసి ఊరేగింపుగా పాల్గొని ఇంచార్జ్ తో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఇంచార్జ్ రేఖా గౌడ్ మాట్లాడుతూ 2014 లో జనసేన పార్టీని స్థాపించిన అధ్యక్షులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని 2024 లో ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు తీసుకొని నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తూ ప్రజలు మెచ్చిన గొప్ప నాయకుడిగా ప్రజల మన్ననలు పొందు తున్నారు. కష్టం అనే పదం పలికే బాధితులకు భరోసా ఇచ్చే జననాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఎమ్మిగనూరు నియోజక వర్గంలోనీ ప్రతి మండల కేంద్రాల్లో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు జనసేన పట్టణ నాయకులు షబ్బీర్, వినయ్, ప్రసాద్, మహబూబ్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

డోన్ నేషనల్ లోక్ కాదాలత్‌లో3314 కేసులు పరిష్కారం

డోన్ మార్చి 14 ప్రభాతవార్త : డోన్ పట్టణంలోని జాతీయ లోకాదత్తులో శనివారం 3314 కేసులను పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి పి దివాకర్ అడిషనల్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్ జ్యోతి ఆధ్వర్యంలో పరిష్కరించినట్లు వారి పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకాదాలతో వల్ల సామరస్య పరిష్కారం లభిస్తుందని లోకాదాలతో కేసులు పరిష్కారం అయితే హైకోర్టు కూడా ఆపిల్ చేసుకోవడానికి అనర్హతగా ఉంటుందని పేర్కొన్నారు ఈ అవకాశాలను లోక దళితుల పరిష్కరించుకోవడానికి రాజి కుదుర్చుకోవడానికి గొప్ప అవకాశం అన్నారు అదేవిధంగా లోక్ అదాలత్‌లో వివిధ కోర్టుల పరిధిలో ఉన్న కేసులను పరిష్కారానికి తీసుకున్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో మొత్తం 206 కేసులు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 94 కేసులు విచారణకు తీసుకున్నారు. అదేవిధంగా ఎస్‌టీసీ కేసులు మొత్తం 3005 కేసులను కూడా లోక్ అదాలత్‌లో పరిశీలించారు. పరస్పర చర్చలు మరియు రాజీ పద్ధతిలో కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవడం లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని న్యాయమూర్తులు తెలిపారు. దీని ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

అవుకును సుందరంగా తీర్చిదిద్దుతాం.. : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

అవుకు మార్చి 14 ప్రభాతవార్త: అవుకు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సుందరంగా తీర్చిదిద్దుతానని ఆర్ అండ్ బి మినిస్టర్ బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. అవుకు పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను శనివారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ముందుగా అవుకు పట్టణానికి చేరుకున్న మంత్రికి తెదేపా నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న డ్రైనేజీ పనులను, సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధి కూడా శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే అవుకు పట్టణంలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలు డ్రైనేజీ పనులను త్వరి తగిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారం ఆదేశించారు. అలాగే అవుకు పట్టణంలో గౌడ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై గౌడులంతా ఏకతాటిపై ఉండి తమ అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు. ఆన్సర్ అవుకులో ఏర్పాటుచేసిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి బీసీ పాల్గొని, అక్కడ నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదాతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల తెదేపా నాయకులు ఉగ్రసేనారెడ్డి, రమణా నాయక్, చల్లా విజయభాస్కర్ రెడ్డి, మోట్ల రామిరెడ్డి, తెదేపా అవుకు మండల క్లస్టర్ ఇంచార్జ్ అరుణ్ నాయక్, అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం

- ఏడు ట్రాక్టర్ల గడ్డి అగ్నికి ఆహుతి
- రూ.2 లక్షలు ఆస్తి నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు

మంత్రాలయం, మార్చి 14, ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని టి.నారాయణపురం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ రైతుకు చెందిన పశుగ్రాసం దగ్ధమయ్యింది. రైతుకు రూ.లక్షల్లో ఆస్తి నష్టం సంభవించింది. వివరాల మేరకు... గ్రామానికి చెందిన హరిజన సామేలు అనే రైతు తనకున్న పశువులకు మేత నిమిత్తం ఏడు ట్రాక్టర్ల పశుగ్రాసం నిల్వ ఉంచాడు. అయితే ఏమి జరిగిందో తెలియదు. అకస్మాత్తుగా ఒక్కసారి పశుగ్రాసానికి మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో పశుగ్రాసం మొత్తం కాలి బూడిదయ్యింది. దీంతో రైతుకు రూ.రెండు లక్షలు ఆస్తి నష్టం జరిగింది. గ్రామ ప్రజలు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఆదోని నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు రైతుకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పశుగ్రాసం కాలిపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రైతును ఆదుకునేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తహసీల్దార్ రమాదేవి తెలిపారు.

క్రీడల ద్వారా అవకాశాలను అందుకోండి

: డాక్టర్ శంకర్ శర్మ

కర్నూలు సీటీ మార్చి 14 ప్రభాతవార్త: క్రీడా పోటీల ద్వారా వచ్చేటువంటి పై స్థాయి అడ్మిషన్స్, ఉద్యోగ అవకాశాలను అందుకోవాలని అందుకు నిరంతర సాధన అవసరమని గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ బి. శంకర్ శర్మ వ్యాఖ్యానించారు. శనివారం నగరంలోని స్థానిక బి క్యాంపు క్రీడా మైదానంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలికలు, సీనియర్ మహిళల విభాగంలో ఎంపిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడల సాధన అంటే ఆ ఒక్కటే కాదు అంతకన్నా ప్రధానమైనది ఆరోగ్యమని ఆయన వ్యాఖ్యానించారు ఇటువంటి క్రీడల ద్వారానే శక్తి ,వేగం, బలం సంపూర్ణ వికాసం లభిస్తుందన్నారు. క్రీడల సాధన సమయంలో డిహైడ్రేషన్కు గురికాకుండా తరచూ నిమ్మరసం పళ్ళ రసాలు అధికంగా ఉపయోగించాలని ఆయన సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి జిల్లా స్థాయికి ఎంపికొచ్చిన బాలికలను ఆయన కరచాలనం చేసి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు బి. రామాంజనేయులు, ప్రతినిధులు మహబూబ్ సుభాని చిన్న సుంకన్న, పద్మలత, మిడుతూరు సుమలత, నెహ్రు నగర్ పిఈటి చందు, కోసిగి కేజీబీవీ సుమ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ధ్వంసం

దేవనకొండ, మార్చి 14, ప్రభాతవార్త; మండలకేంద్రమైన దేవనకొండలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈనెల 16వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని దుండగులు సీసీ కెమెరాలను పగలగొట్టి వైరును ధ్వంసం చేశారని పాఠశాల హెచ్ఎం నజీర్అహ్మద్ తెలిపారు.

ఎస్సై మారుతిని కలిసిన వైసీపీ నాయకులు ..!

పెద్దకడబూరు మార్చి 14 పెద్దకడబూరు : మండలం నూతన ఎస్సై మారుతిని వైసీపీ మండల కన్వీనర్ బాపురం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలువురు వైసిపి నాయకులు దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి రామలింగారెడ్డి లింగన్న శివారెడ్డి బ్రహ్మయ్య తదితరులు నూతన ఎస్సై మారుతి అలాగే కోసిగి సీఐ మంజునాథ్ ను కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దకడబూరు మండల ఎస్సైగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని మండలంలో శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు సహకారం అందిస్తాం అన్నారు

మాదక ద్రవ్యాలపై అవగాహన

: పట్టణ సీఐ ఇంతియాజ్ భాష

డోన్ మార్చి 14 ప్రభాతవార్త : మాదక ద్రవ్యాల పై శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోన్ డి.ఎస్.పి పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణ సీఐ ఇంతియాజ్ భాష పర్యవేక్షణలో రైల్వే స్టేషన్లో రైల్లోనూ కాటన్ సెర్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల ప్రాణాలు పోయే అవకాశాలుంటాయని అదేవిధంగా మద్యం మాదకద్రవ్యాలను విక్రయించడం నిర్వహించడం చట్ట రిత్యా నేరమని ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు అదేవిధంగా రైల్వేస్టేషన్లో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు రైల్వే స్టేషన్లో క్యాంటీన్ నిర్వహకులకు అవగాహన కల్పించారు అపరిచిత వ్యక్తులు ఎవరైనా వచ్చి అనుమానితంగా తిరుగుతున్న అటువంటి వ్యక్తుల సమాచారం మాకు ఇవ్వాలని సూచించారు అదేవిధంగా ఆటోలలో ప్రయాణికులు ద్వారా బ్యాగులలోను వస్తూ పోతూ ఉంటారు అనుమానిత వ్యక్తులు వచ్చినప్పటికీ గమనించి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు అనంతరం రైళ్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల దగ్గర ఉన్న బ్యాగులను తనిఖీ చేశారు కార్డెన్ సెర్చ్ లో ఎస్సైలు మమత రైల్వే ఎస్సై బిందు మాధవి ఏఎస్ఐ వెంకటనారాయణ పోలీసులు తదితరులు పాల్గొన్నారు